# న్యూ యార్క్ సిటీ లో జరిగిన భారత్-US-అఫ్ఘానిస్తాన్ త్రిపాక్షిక సమావేశం పై సంయుక్త ప్రెస్ రిలీస్

సెప్టెంబర్ 22, 2016

అఫ్ఘానిస్తాన్-భారత్-US సంప్రదింపుల మరొక విడత సమావేశం కోసమై ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ అఫ్ఘానిస్తాన్, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా డెలిగేషన్లు 21 సెప్టెంబర్ న న్యూ యార్క్ సిటీలో 71 వ ఐక్య రాజ్య సమితి సాధారణ సభ మార్జిన్స్ లో సమావేశమయ్యారు.

ఆఫ్ఘన్ ఉప విదేశాంగ మంత్రి హెక్మత్ కర్జయి, అఫ్ఘానిస్తాన్ కు భారత రాయబారి మంప్రీత్ వొహ్రా మరియు అఫ్ఘానిస్తాన్ మరియు పాకిస్తాన్ కు US ప్రత్యేక ప్రతినిధి రిచర్డ్ ఒల్సోన్, అఫ్ఘానిస్తాన్ లో పరిస్థితి పై మరియు పరస్పర ఆసక్తి కలిగిన ప్రాంతీయ అంశాలపై అభిప్రాయాలు పంచుకోవటానికి, సమావేశమయ్యారు.

ఆ ప్రాంతములో శాంతి మరియు భద్రత పెంచటంలో మరియు తీవ్రవాదాన్ని ఎదుర్కోవటంలో తాము పంచుకుంటున్న ప్రయోజనాలను పునరుద్ఘాటిస్తూ, అన్నీ పక్షాలు ప్రాంతీయ కోణం తో కలుపుకొని అఫ్ఘానిస్తాన్ లో రాజనైతిక, ఆర్థిక మరియు అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టబడిన చర్చలను స్వాగతించాయి. ఈ సమావేశము US ప్రభుత్వానికి మరియు భారత ప్రభుత్వానికి అఫ్ఘానిస్తాన్ కు తాము అందిస్తున్న సాయాన్ని అఫ్ఘానిస్తాన్ ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా సమన్వయం చేసే మార్గాలను వెదికేందుకు ఒక వేదికను ఇచ్చింది. ఈ చర్చ తాము పంచుకున్న విలువలను మరియు లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళేందుకు తోడ్పడుతుందని వారు అంగీకరించారు మరియు ఈ సంప్రదింపులను రెగ్యులర్ గా కొనసాగించాలని నిర్ణయించారు.

న్యూ ఢిల్లీ
సెప్టెంబర్ 22, 2016